
## బోనాల పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి : మధ్యమండలి డిసిపి శిల్పవల్లి


సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ శిల్పవల్లి

**ముషీరాబాద్, జూలై 18, ప్రభాతవార్త:**
బోనాల పండుగను ఐకమత్యంతో, ప్రశాంత వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని మధ్యమండలి డీసీపీ కే.శిల్పవల్లి సూచించారు. శుక్రవారం ముషీరాబాద్ మహ్మదీయ ఫంక్షన్‌హాల్‌లో బోనాల పండుగ నిర్వాహకుల సమావేశం చిక్కడపల్లి డివిజన్, సెంట్రల్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరై శిల్పవల్లి మాట్లాడుతూ బోనాల ఉత్సవాలు శాంతియుతంగా జరిగేవిధంగా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. చైన్‌స్నాచర్స్, పిక్‌ప్యాకెట్ దారుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. పోలీసులు ఆలయాల వద్ద బోర్డులు సైతం ఏర్పాటుచేస్తున్నారని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టప్రకారం చర్యలు ఉంటాయని, పోలీస్ నిఘాకూడా పటిష్టంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. డి.జేలకు అనుమతి లేదని, నిబంధనలకు విరద్ధంగా ఎవరు ప్రవర్తించినా కేసులు నమోదుచేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిక్కడపల్లి ఏసీపీ రమేష్‌కుమార్, ముషీరాబాద్ సీఐ రాంబాబు, చిక్కడపల్లి సీఐ రాజునాయక్, డీఐ నదీమ్ హుస్సేన్, ఎస్సైలు పాల్గొన్నారు.

హైదరాబాద్ వార్త



# ఉరుములు.. ఈదురుగాలులతో భారీ వర్షం



### -నీటమునిగిన రోడ్లు..ట్రాఫిక్ జామ్‌తో ఇబ్బందులు





**హైదరాబాద్, జూలై 18 ప్రభాతవార్త**
నగరంలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం కురిసింది. శుక్రవారం మధ్యాహ్నం కికారణ్యంగా మారిపోయిన మేఘాలు.. కాసేపటికి భారీ వర్షంతో నగరాన్ని ముంచెత్తింది. మల్కాజ్‌గిరి,జూబ్లీహిల్స్, ఫిల్మ్‌నగర్, మెహదీపట్నం, మణికొండ, టోలిచౌకి, షేక్‌పేట్, గోల్కొండ, అత్తాపూర్, లంగర్‌హౌస్, నాంపల్లి, బోడుప్పల్, రామంతాపూర్, అంబర్‌పేట, తార్నాక, ఓయూ, నాచారం, మల్లాపూర్, హబ్సిగూడ,ముషీరాబాద్, ఖైరతాబాద్, కూకట్‌పల్లి, కేపీహెచ్బీ, నిజాంపేట్, మియాపూర్,శేరిలింగంపల్లి మూసాపేట్ సహా బాలానగర్, సనత్‌నగర్, ఎర్రగడ్డలో భారీ వర్షం కురుస్తోంది. అలాగే మాదాపూర్, హైటెక్ సిటీ, కొండాపూర్, శేరిలింగంపల్లి, హకీంపేట్, కంటోన్మెంట్, ఉప్పల్, కోఠి, బేగంబజార్, నారాయణగూడ, దిల్‌సుఖ్‌నగర్, మలకపేట, ఎల్బీనగర్, హయత్‌నగర్, పాతబస్తీలోని బార్కస్, చార్మినార్,చంద్రాయణగుట్ట, ఫలక్‌నుమా, టోలిచౌకి, కార్వాన్‌లోనూ భారీగా వర్షం పడుతోంది. ఆయా ప్రాంతాల్లో జనం అవస్థలు పడుతున్నారు.భారీ వర్షంతో ఎగువ నుంచి వస్తున్న వరదనీటితో యూసుఫ్‌గూడ, కృష్ణానగర్‌లో రహదారులు మునిగిపోయాయి. కృష్ణానగర్‌లో మ్యాన్‌హోల్ పొంగిపొర్లాయి. సికింద్రాబాద్ పాస్‌పోర్టు కార్యాలయం, ప్యాట్నీ, రెజిమెంటల్‌బజార్ వద్ద రహదారిపై మోకాళ్ల లోతు నీరు ప్రవహించింది. సిక్ విలేజ్ రోడ్డు పూర్తిగా నీట మునిగిపోయింది. రాంనగర్ బాప్టిస్ట్ చర్చి వద్ద రహదారిపై వరద నీరు చేరి రాకపోకలకు ఆటంకం కలిగింది. నాచారం,హెచ్‌ఎంటినగర్‌లో వరద నీరు భారీగా చేరుకుంది. మాదాపూర్ కాకతీయహిల్స్, జూబ్లీహిల్స్ మార్గంలో ప్రధాన రోడ్డుపై వరద నీరు చేరింది.
మరోవైపు వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. లోతట్టు ప్రాంతాల్లో ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోగా.. పలువురు మెట్రో పిల్లర్ల కింద తలదాచుకున్నారు. కాగా, వర్షం నేపథ్యంలో అధికారులను జీహెచ్‌ఎంసీ అప్రమత్తం చేసింది. జలమండలి, హైడ్రా ఫోర్స్ అధికారులు రంగంలోకి దిగి పరిస్థితిని సమీక్షించారు.వర్షం తగ్గేంత వరకూ ఇళ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు సూచనలు చేసింది.రెండు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.శనివారం వరకూ తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో వానలు కురవనున్నట్లు వెల్లడించింది.
హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, రంగారెడ్డి జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది. ఆయా జిల్లాల్లో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

## బోనాల ఉత్సవాలను ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించుకోవాలి

- కార్వాన్ దర్బార్ మైసమ్మ అమ్మవారికి బోనం, పట్టు వస్త్రాలు సమర్పణ
- హాజరైన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, గడ్డం వివేక్


పట్టు వస్త్రాల సమర్పణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, గడ్డం వివేక్

**మెహిదీపట్నం, జులై 18, ప్రభాతవార్త :**
బోనాల ఉత్సవాలను ప్రజలందరూ ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించుకోవడానికి ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ లు తెలిపారు. ఆషాడమాస బోనాల ఉత్సవాల కోసం నగరంలోని అన్ని దేవాలయాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందజేసిందన్నారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం మాజీ ఎస్సీ సెల్ ఛైర్మన్, జియాగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఐన్దాల కృష్ణ ఆధ్వర్యంలో కార్వాన్ దర్బార్, మహంకాళి మైసమ్మల అమ్మవార్లకు బోనం, పట్టు వస్త్రాల సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, గడ్డం వివేక్, ఎమ్మెల్యే కాలే యాదయ్యలు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారిని చల్లంగా చూడు తల్లి అంటూ, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా కార్వాన్ కేసరి హనుమాన్ దేవాలయం నుంచి ప్రారంభమైన శోభాయాత్రలో స్థానిక భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.కార్యక్రమంలో స్థానిక నేతలు ఐన్దాల అభిషేక్, విజయ్ ముదిరాజ్ లు పాల్గొన్నారు.

## నీట మునిగిన ప్రాంతాల్లో హైడ్రా కమిషనర్ పర్యటన

### -ప్రజలను బోట్లలో సురక్షిత ప్రాంతాలకు తరలింపు



**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:**
నగర వ్యాప్తంగా శుక్రవారం కురిసిన భారీ వర్షానికి అనేక ప్రాంతాలు జలమయమయ్యాయి. కొన్ని లోతట్టు ప్రాంతాల్లో నడుంలోతు వరద ఇళ్లను ముంచెత్తింది. ప్యాట్నీ నాలా పరిధిలో లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. నీట మునిగిన ప్రాంతాలను హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి సహాయక చర్యలను పర్యవేక్షించారు. హైడ్రా డీఆర్‌ఎఫ్ సిబ్బందితో పాటు.. మాన్సూన్ ఎమర్జన్సీ టీమ్‌లు కూడా రంగంలో దిగి సహాయక చర్యలు చేపట్టాయి. మాసాబ్ ట్యాంక్, హైటెక్ సిటీ, అయ్యప్ప సొసైటీ, గాజులరామారం, కూకట్పల్లి, హాఫిజ్‌పేట్ వంటి ప్రాంతాల్లో భారీగా నీరు నిలిచినట్లు హైడ్రా కంట్రోల్ రూంకు సమాచారం అందింది. దీంతో ఇళ్లలో చిక్కున్న వారిని డీఆర్‌ఎఫ్ సిబ్బంది బోట్ల సాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

# ‘ఒకే ఒక్కడు’.. వందమందిని పట్టించాడు!

- వాట్సాప్ కోడ్‌తో ‘ఈగల్’ వినూత్న ఆపరేషన్
- డ్రగ్స్,గంజాలపై ఉక్కుపాద అస్త్రాలు
- ఇటీవల గచ్చిబౌలిలో పట్టుబడ్డ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు

**హైదరాబాద్, జూలై 18, ప్రభాతవార్త:**
‘తీగలాగితే డొంక కదిలింది’.. అన్నసామెత పోలీసులకు సరిగ్గా వర్తిస్తుంది. ఒకే ఒక్కడు వందిమందిని పట్టించాడు. ఒక గంజా సరఫరాదారుడి ఫోన్‌లో కస్టమర్లను గుర్తించి ఏర్పాటు చేసుకున్న కోడ్‌ను ‘ఈగల్‌టీం’ (నార్కోటిక్ యాంటీ బ్యూరో) ఉపయోగించడంతో చిక్కారు. కొత్తప్రయోగాలతో క్రిమినల్స్‌ను గుర్తించడం.. సరికొత్త అస్త్రాలతో బాధితులను పట్టుకోవడం వారికే చెల్లుతోంది. నాటికాలంలో విధానాలు కాకుండా టెక్నాలజీని ఉపయోగిస్తే గచ్చిబౌలిలోని వాట్సాప్ కోడ్ అయిన ‘బచ్చా..ఆగయా..’ అనే మెస్సేజ్ లాంటితో మరెందరో నేరస్తులను గుర్తించవచ్చని అభిప్రాయాలు వ్యక్త



మవుతున్నాయి. నేరస్తుల పథకాలకు విభిన్నంగా చర్యలు, ప్రతిచర్యలు పోలీసులు అనుసరించడంతోనే నేరస్తులు పట్టుకోవడంతో పాటు నేరాలు తగ్గుముఖం పడుతాయి. ఒక నేరస్తుడి విచారణలో ఎన్నో కీలక అంశాలకు బయటకు తీయవచ్చు. అయితే వాటి ఆధారంగా దర్యాప్తు చేయడంతో మరెన్నో అక్రమాలను వెలకీతీయవచ్చు. నూతన ఒరవడితో ప్రణాళికబద్ధంగా ముందుకెళ్లితే కొద్ది రోజుల్లోనే మత్తువదలేస్తారు.

**నేరస్తుల ఆలోచనలే పరమావధిగా...**
నేరస్తుడు ఆలోచనశైలికి అనుగుణంగా పోలీసులు వేట సాగిస్తే నేరస్తులను చాలా సులువుగా గుర్తించవచ్చని పలువురు నిపుణులు చెబుతున్నారు. అయితే అందుకు విభిన్నంగా వ్యవహరించాల్సి ఉంటుంది. దొంగలను పట్టుకునేందుకు సైరన్ మోగించకుండా దొంగలా కాపుకాచి దెబ్బతీసేలా ఉంటేనే క్రిమినల్స్‌ను అంతమొందించవచ్చు. ఇటీవల గచ్చిబౌలిలో అదే జరిగింది. నిందితుడు ఫోన్ నుంచే కస్టమర్లకు కోడ్ పంపించి అతడే సంభాషించినట్లుగా ‘ఈగల్‌టీం’ చాకచాక్యంగా వ్యవహరించడంతో వందమంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు చిక్కారు. మళ్లీ వీరితో మరెంతో మంది పట్టుబడే అవకాశం ఉంది. ఎంతకాలంగా సాగుతుందో తెలియని పరిస్థితి. పోలీసుల నుంచి తప్పించుకుంటూ ఎన్నో నేరాలు జరుగుతున్న బహిర్గతం కావడం లేదు. అయితే వారి శైలీని అనుసరించి అడ్డదారిలో వెళ్తే అక్రమాలను వెలుగుచూడడమే కాకుండా నిందింతులను గుర్తించే ఆస్కారం ఉంటుంది.అంతేకాకుండా తప్పులు చేసిన వారిలో హావాభావాలు,ముఖకదలికలు మారడడంతో పాటు ధైర్యంగా ఉన్నట్లు నటిస్తుంటారని మానసిక వైద్య నిపుణులు చెబుతున్నారు. దీనిపై కూడా పోలీసులు దృష్టిసారించడంతో కొన్ని సందర్భాల్లో క్లూగా ఉపయోగపడతాయి.నేరస్తులను పట్టుకు నేందుకు పోలీసులు సరికొత్త ఎత్తుగలతోనే సాధ్యం. నేరస్తులు,నేరాలను గుర్తించేందుకు కార్డన్ సర్చ్‌లు, సివిల్ డ్రస్సలు, నిఘా, ఫోన్‌డేటాతో పాటు కొత్తగా నేరస్తుల విధానంతో మఫ్టీలో పట్టుకుంటున్నారు.

## తెలంగాణలో అసమర్ధ పాలన : ఆర్ కృష్ణయ్య

### -స్కాలర్షిప్‌లు, ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి


మాసబ్ ట్యాంక్ లోని సంక్షేమ భవనాన్ని ముట్టడించిన ఆర్ కృష్ణయ్య, విద్యార్థులు.

**మెహిదీపట్నం, జులై 18, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలో చదువుకునే విద్యార్థులకు స్కాలర్షిప్ లు, ఫీజు బకాయిలు కూడా చెల్లించలేని అసమర్థ పాలన కొనసాగుతుందని రాజ్యసభ సభ్యులు, బీ.సీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు చదువుకుంటే పాలకులు ఓర్వలేకపోతున్నారని అందుకే స్కాలర్షిప్ లు విడుదల చేయడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లు, 6000 కోట్ల ఫీజు బకాయిలు, 100 బీ.సీ కాలేజీ హాస్టల్స్ మంజూరు తో పాటు గురుకుల పాఠశాలల్లో 20 సీట్లు పెంచాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బీ.సీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, బీ.సీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లపల్లి అంజి ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులతో కలిసి మాసబ్ ట్యాంక్ లోని సంక్షేమ భవనాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పెద్ద ఎత్తున ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో సంక్షేమ భవన్ విద్యార్థుల నినాదాలతో దద్దరిల్లింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం బీ.సీ విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు బకాయిల విషయంలో నిరక్ష్యం చేయడం తగదన్నారు. విద్య రాజ్యాంగబద్ధమైన హక్కు అని, ఎస్సీ,ఎస్టీ, బీసీలు అభివృద్ధి చెందడానికి విద్య ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు లక్షల కోట్లు తెస్తున్న ప్రభుత్వం, విద్యార్థుల చదువు కోసం ఎందుకు అప్పులు తీయడం లేదని ప్రశ్నించారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు స్కాలర్షిప్, ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ముట్టడిలో సతీష్ పగిళ్ల, గౌరీ రాందేవ్, అనంతయ్య, రాజేందర్, నరేష్, శివ యాదవ్, చంద్రశేఖర్ గౌడ్, భాస్కర్, నిఖిల్ పటేల్, కౌశిక్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## అమ్మ వారికి బంగారు బోనం సమర్పించిన కలెక్టర్ హరిచందన దాసరి


లాల్‌దర్వాజ సింహవాహిని శ్రీ మహంకాళి దేవాలయంలో అమ్మ వారికి బంగారు బోనం సమర్పిస్తున్న హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి

**చార్మినార్,జూలై 18 ప్రభాతవార్త :**
ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలు సందర్భంగా లాల్‌దర్వాజ సింహవాహిని శ్రీ మహంకాళి ఆలయాన్ని శుక్రవారం హైదరాబాద్ జిల్ల కలెక్టర్ హరి చందన దాసరి సందర్శించి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బంగారు బోనం సమర్పించారు. ఆలయం కమిటి ప్రతినిధులు కలెక్టర్ హరి చందన దాసరిని ఆలయ మర్యాదలతో పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.ఈసందర్భంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి మాట్లాడుతూ బోనాల జాతర ఉత్సవాలు సందర్భంగా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు.ఆలయం వద్ద జరిగిన లక్ష కుంకు మార్చన కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆలయం కమిటి అధ్యక్షులు బి.మారుతి యాదవ్,మాజీ ఛైర్మన్ కె.వెంకటేష్,కన్వీనర్ అరవింద్ కుమార్ గౌడ్,కోశాధికారి ఎ.చంద్ర కుమార్,సాంస్కృతిక కార్యదర్శి ఎ.వినోద్ కుమార్‌తో పాటు పలు పలువురు పాల్గొన్నారు.కాగా విజయ వాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం తరుపున ఆలయం ఈఓ సేన నాయక్,వేద పండితులు,అధికారులు కలిసి లాల్‌దర్వాజ సింహవాహిని శ్రీ మహంకాళి దేవాలయంలో అమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.బిసి సంఘం నగర అధ్యక్షురాలు ఆలె భవ్య శుక్రవారం లాల్‌దర్వాజ సింహవాహిని శ్రీ మహంకాళి అమ్మ వారికి బోనం సమర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ రాజ్య సభ సభ్యులు వి.హనుమంతరావు,మాజీ బిసి కమిషన్ ఛైర్మన్ డాక్టర్,వకుళ భవరణం కృష్ణ మోహన్ రావు,బిసి సంఘం రాష్ట్ర నాయకులు గుజ్జ కృష్ణతో పాటు పలువురు పాల్గొన్నారు.హైదరాబాద్ మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ శ్రీ మహంకాళి అమ్మ వారికి ప్రత్యేక పూజలు జరిపారు.బోనాల జాతర ఉత్సవాలుల సందర్భంగా పాతనగరంలో దక్షిణ మండలం పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

## కంటోన్మెంట్ బోర్డుకు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు

**కంటోన్మెంట్, జూలై 18 ప్రభాతవార్త:**
సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుకు పరిసరాలు, పరిశుభ్రత, స్వచ్ఛ సర్వేక్షన్ పురస్కారం అవార్డు దక్కింది. గురువారం న్యూ ఢిల్లీలోని విగ్యాన్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర పట్టణా బివృద్ధి, హౌజింగ్ శాఖల మంత్రి మనోహర్ లాల్ కట్టర్ చేతుల మీదుగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్‌కు అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సిఈఓ పల్లవి విజయ్ వన్షీ, బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్, హెల్త్ సూపరిండెంట్ ఎం.దేవేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఈఓ మధుకర్ నాయక్ విలేకర్లతో మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డు సిబ్బంది, స్థానిక నేతలు, కాలనీలు, బస్తీల సంక్షేమ సంఘాలు, ప్రతినిధుల సహకారంతో సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్, శానిటేషన్ విభాగాల్లో చేపట్టిన వినూత్న కార్యక్రమాల వల్ల అవార్డు దక్కిందన్నారు. దేశ వ్యాప్తంగా 824 యూ.ఎల్.బి.లకు గాను సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుకు 11వ ర్యాంక్ వచ్చిందన్నారు. అదే విధంగా తెలంగాణ రా ష్ట్రంలో 2వ ర్యాంక్ సాధించుకున్నామన్నారు.

## రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు

**ట్రాఫిక్ -2 అడిషనల్ డిప్యూటి కమిషనర్ ఆఫ్ పోలీస్ రాములు**



కొత్తగా ఏర్పాటుచేసిన బొల్లార్డ్స్ వద్ద ట్రాఫిక్‌ను పరిశీలిస్తున్న అడిషనల్ డీసీపీ డి.రాములు

**ముషీరాబాద్, జూలై 18, ప్రభాతవార్త:**
రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ట్రాఫిక్-2 అడిషనల్ డిప్యూటి కమిషనర్ ఆఫ్ పోలీస్ డి.రాములు తెలిపారు. శుక్రవారం ఆయన సెంట్రల్‌జోన్ ఏసీపీ ఎస్.మోహన్‌కుమార్, గాంధీనగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సీఐ పి.వెంకటలక్ష్మి మరియు ట్రాఫిక్ ఇంజనీరింగ్ సెల్ టీమ్‌తో కలసి సీజీవో టవర్స్ వద్ద కొత్తగా ఏర్పాటుచేసిన బొల్లార్డ్స్ వద్ద వాహనాల రాకపోకలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాఫిక్ అధికంగా ఉండే ప్రాంతాలలో వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. నూతనంగా ఏర్పాటుచేసిన బొల్లార్డ్స్ వల్ల ట్రాఫిక్ జామ్ కాకుండా, వాహనాలు సజావుగా ముందుకు వెళ్లే అవకాశం ఉంటుందని తెలిపారు.

## గాలిపోచమ్మ ఆలయంలో ఫ్లోరింగ్ చేయించిన దాతలు

- దాతలను అభినందించిన పుర ప్రముఖులు



హైదర్షాకోట్‌లోని గాలిపోచమ్మ దేవాలయంలో రూ.లక్షా 71.వేలతో ఫ్లోరింగ్ పనులు చేయించిన దాతల దృశ్యం


**నార్సింగి, జూలై 18 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ గాలిపోచమ్మ దేవాలయంలో దాతలు నేతుల శంకరయ్య యాదవ్, నేతుల జ్ఞానేశ్వర్ యాదవ్(గన్ని)లు రూ.81.వేలు, ఈదమ్మగారి లక్ష్మారెడ్డి రూ.50.వేలు, గ్రామ పెద్దలిచ్చిన మరో రూ.40.వేలతో ఫ్లోరింగ్ పనులు చేయించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ కోరిన వారికి కొంగు బంగారంగా మారిన గాలి పోచమ్మ అమ్మవారు మా చేత ఆలయంలో సేవ చేయించుకోవడం మాకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నామన్నారు. మహిమాన్విత అమ్మవారు దశాబ్దాల తరబడి హైదర్షాకోట్ గ్రామ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని పేర్కొన్నారు. అమ్మవారి ఆలయ అభివృద్ధిలో భాగస్వాములను చేసినందుకు సంతోషంగా ఉందని, ఇకపై జరిగే అభివృద్ధి కార్యక్రమాలలో మావంతు సహకారం అందిస్తామని దాతలు శంకరయ్య యాదవ్, లక్ష్మారెడ్డిలు తెలిపారు. అమ్మవారి ఆలయంలో ఫ్లోరింగ్ పనులు చేయించిన దాతలను మాజీ సర్పంచ్, బండ్లగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు పి.కృష్ణారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. దేవాలయాల అభివృద్ధికి మరింత మంది దాతలు ముందుకు రావాలని, అమ్మవారికి కృపకు పాత్రులు కావాలని కృష్ణారెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ సంవత్సరం బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయించడం జరుగుతుందని వివరించారు.

## అధికారులు సమన్వయంతో పనిచేయాలి : కార్పొరేటర్ పావనీ వినయకుమార్



సమావేశంలో ప్రసంగిస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయకుమార్

**చిక్కడపల్లి, జూలై 18 ప్రభాతవార్త:** గాంధీనగర్ డివిజన్ లో ఆదివారం జరగనున్న ఆషాడం బోనాల జాతర సందర్భంగా అధికారులు సమన్వయంతో సహరించాలని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర పండుగ ఏర్పాట్లపై స్థానిక కార్పొరేటర్ అధ్యక్షతన శ్రీ నల్ల పోచమ్మ మరియు ఉప్పలమ్మా తల్లి దేవాలయం వద్ద జిహెచ్ఎంసి లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, జలమండలి, ఎలక్ట్రికల్‌తో పాటు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో బోనాల పండుగ సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో సహరించాలని కోరారు. పోలీసు శాఖ వారు భక్తుల రద్దీని క్రమబద్ధీకరించే విధంగా ట్రాఫిక్ అంతరాయం నిర్మూలించే విధంగా అన్ని ముఖ్యమైన దేవాలయాల వద్ద బారికేడ్లను బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. దేవాయలవద్ద వ్యర్థాలు తొలగించేందుకు జిహెచ్ఎంసి సిబ్బంది కవర్లను అందచేసి ఎప్పటికపుడు పారిశ్యుద్ద సిబ్బంది పనులు చేపట్టాలని సూచించారు. అమ్మవార్ల దేవాలయాల వద్ద అంధకారం లేకుండా విద్యుత్ దీపాల ఏర్పాటుకు ఎలక్ట్రికల్ సిబ్బంది, మంచినీటి సౌకర్యం లో లోటుపాట్లు లేకుండా జలమండలి వారు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ ఆదేశించారు. సమావేశంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ రామానుజన్ రెడ్డి, ఏఎంఒహెచ్ డాక్టర్ ప్రవీణ, వాటర్ వర్క్స్ మేనేజర్ కృష్ణ మోహన్, చిక్కడపల్లి, ముషీరాబాద్ పోలీసు స్టేషన్ ఎస్ఐలు కరీమ్, జి.దుర్గ, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు శ్రీకాంత్, ఎం.ఉమేష్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, సాయి కుమార్, ప్రశాంత్, ఆలయ కమిటీ సభ్యులు సాయి కీర్త్, శివ ప్రసాద్చ్మ్ము శివ కుమార్, శ్రీధర్, రాము.. తదితరులు పాల్గొన్నారు.



హైదర్షాకోట్‌లో జరిగే బోనాల వేడుకలకు రావాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను ఆహ్వానిస్తున్న బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పి.రాజేందర్‌రెడ్డి, నాయకులు టింకురెడ్డి, సంతోష్ ముదిరాజ్ తదితరులు.

## ప్రజల సమస్యలను పట్టించుకోని మున్సిపల్ అధికారులు

**- పక్షపాత ధోరణి వీడాలంటూ బిఆర్ఎస్ నేతలు ఆందోళన**



మణికొండ మున్సిపల్ మేనేజర్ శ్రీధర్‌కు వినతిపత్రం ఇస్తున్న బిఆర్ఎస్ నాయకుల దృశ్యం.

**నార్సింగి, జూలై 18 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపల్ అధికారులు ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని బిఆర్ఎస్ నాయకులు మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేశారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంను ముట్టడించి అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు రాజకీయాలు చేయరాదని, ఏకపక్ష ధోరణి వీడి ప్రజల పక్షాన పని చేయాలని పెద్దపెట్టున నినదించారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మేనేజర్ శ్రీధర్‌కు వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ పాత పాలకవర్గం చెప్పిన రీతిలోనే కమీషనర్ పనులు చేయిస్తున్నారని, ప్రజల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించడం లేదన్నారు. ప్రజల సొమ్ముతో జీతాలు పొందుతూ రాజకీయాలకు అతీతంగా విధులు నిర్వహించాల్సింది పోయి పక్షపాత ధోరణితో పని చేయడం సిగ్గుచేటన్నారు. కమీషనర్‌కు రాజకీయం చేయాలన్న అభిలాష ఉంటే ఉద్యోగానికి రాజీనామా చేసి మణికొండ మున్సిపాలిటీలో పోటీ చేయాలని డిమాండ్ చేశారు. పుప్పాలగూడలో అంబేద్కర్ భవన్‌ను నిర్మించాలని అనేకమార్లు కమీషనర్‌ను కోరినా స్పందించడం లేదని, స్మశాన వాటిక దారిని ఇవిపిఎల్ సంస్థ ఆక్రమించుకొని ఆర్ఎంసి ప్లాంట్‌ను నిర్వహిస్తున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవమరిస్తున్నారని ఆరోపించారు. స్పెషల్ ఆఫీసర్ అందుబాటులో ఉండడం లేదని, స్థానిక కమీషనర్ పని చేయడం లేదని, ప్రజల సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీధి కుక్కలకు షెల్టర్‌హోం నిర్మించకపోవడం విచారకరమని, రహదారులకు మరమ్మత్తు చేయాలని, ట్రాఫిక్ సమస్యను పట్టించుకోవడం లేదని, డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్థంగా మారిందని ఆరోపించారు. ప్రజల సమస్యలపై స్పందించకపోతే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని, మున్సిపల్ కార్యాలయం ముందు ప్రజలందరిని కలుపుకొని ధర్నాలు చేస్తామని సీతారాం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్‌రావ్ అండె, ఉపేంద్రనాథ్‌రెడ్డి, ధన్‌రాజ్, సుమ నళిని తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో వికలాంగులకు నామినేటెడ్ సభ్యులుగా ప్రాతినిధ్యం కల్పించాలి

**-మంత్రిని కలిసిన స్థానిక సంస్థల ప్రాతినిధ్య సాధన కమిటీ**

**చిక్కడపల్లి, జూలై 18 ప్రభాతవార్త:** త్వరలో రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల్లో వికలాంగులకు నామినేటెడ్ సభ్యులుగా ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ శుక్రవారం వికలాంగుల స్థానిక సంస్థల ప్రాతినిధ్య సాధన కమిటీ ప్రతినిధి బృందం రాష్ట్ర వికలాంగుల సంక్షేమ మంత్రి ఎ.లక్ష్మణ్‌కుమార్, వికలాంగుల కార్పొరేషన్ ముత్తినేని వీరయ్యవర్మలను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో సాధన కమిటి ఛైర్మన్ ఎం.డి.షఫీ అహ్మద్, వైస్ చైర్మన్ దైనంపల్లి మల్లికార్జున్, సాధన కమిటీ సలహాదారులు తుడుం రాజేందర్, రాష్ట్ర నాయకులు సబరిచాహ్వా, మన్నే పోచయ్య, యం వెంకటేష్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నోటిపికేషన్ రాకముందే సిఎం రేవంత్‌రెడ్డిని ఒప్పించాలని, స్థానిక సంస్థల నోటిపికేషన్‌కు ఎన్నికల ప్రక్రియ జోరందుకున్న తరుణంలో వికలాంగులు అడుగుతున్నవి ప్రత్యేక రిజర్వేషన్‌లు కావని, ప్రభుత్వంపై ఏలాంటి ఆర్థికభారం పడదని, వికలాంగులకు ఈ ఎన్నికలలోనే ప్రాతినిధ్యం కల్పించే విధంగా సిఎం దృష్టికి తీసుకువెళ్ళాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ కాంగ్రెసుపార్టీ సైతం మ్యానిపెస్టోలో హామి ఇచ్చినందున స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పిస్తే రాష్ట్ర ప్రభుత్వాన్ని రాహుల్‌గాంధి సైతం అభినందిస్తారని ఎండి.షఫీ, దైనంపల్లి మల్లికార్జున్ తెలిపారు. గ్రామ, పట్టణ స్థానిక సంస్థలలో వికలాంగులకు రాజ్యాంగబద్ధంగా నామినేటెడ్ సభ్యులుగా ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరాన్ని నేతలకు వివరించారు. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో ఇప్పటికే వికలాంగుల ప్రాతినిధ్యం ఏర్పాటు చేయబడి, స్ఫూర్తిదాయకంగా మారిందన్నారు. కార్యక్రమంలో సాధన కమిటీ సలహాదారులు తుడుం రాజేందర్, రాష్ట్ర నాయకులు సబరిచాహ్వా, మన్నే పోచయ్య, యం వెంకటేష్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలు



గాయిత్రినగర్‌లో డివైడర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్.


**యూసుఫ్‌గూడ, జూలై 18, ప్రభాతవార్త :**
ప్రజా అసవరాలను దృష్టిలో పెట్టుకుని అవసరమయ్యే విధంగా ఎప్పటికప్పుడు అభివృద్ధి పనులను పూర్తి చేయటం జరుగుతుందని అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని గాయిత్రి నగర్ ఇండోర్ సెటిల్ కోర్టు అభివృద్ధి కొరకు రూ.30 లక్షల వ్యయంతో నూతన బోర్‌వెల్ ఏర్పాటు, ఆఫీస్ గది, డ్రస్ చేంజింగ్ గది నిర్మాణం ఇండోర్ సెటిల్ కోర్టు పైకప్పు మరమ్మతు పనులు అదేవిధంగా రూ.36 లక్షల వ్యయంతో గాయిత్రినగర్ 60 ఫీట్ల రోడ్డులో సెంటర్ డివైడర్ నిర్మాణంతో పాటు సుందరీకరణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే డివిజన్ పరిధిలో కోట్లాది రూపాయల వ్యయంతో స్థానిక శాసనసభ్యులు మాదవరం కృష్ణారావు సహాయ సహకారాలతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని పెండింగ్‌లో ఉన్న పనులును కూడా త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ గౌసుద్దీన్, ఏఈ రంజిత్, వర్క్ ఇన్స్‌పెక్టర్ వినాయకరావు, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కృష్ణారావు, లక్షణగుప్తా, కాశినాథ్ చారి, సంజీవరెడ్డి, జితేంద్ర, సూరిబాబు, శ్రీనివాస్‌రెడ్డి, బిక్షపతి, రాములు, జాహేద్ షరీఫ్, వివేకానంద్ అధ్యక్షులు బొల్లు శ్రీనివాసరావు, శివ తదితరులు పాల్గొన్నారు.

## జలమండలిలో ఓటీ కంపెన్సేషన్ నిలుపుదల చేయలేదు

**: కంగర్ యూనియన్ అధ్యక్షుడు మొగుళ్ల రాజిరెడ్డి**

**హైదరాబాద్, జూలై 18 ప్రభాతవార్త**
జలమండలిలో ఓటీ కంపెన్సేషన్ నిలుపుదల చేయలేదని, ఓటీ చేస్తే తప్పకుండా కంపెన్సేషన్ వస్తుందని జలమండలి కంగర్ యూనియన్ అధ్యక్షుడు మొగుళ్ల రాజిరెడ్డి స్పష్టం చేశారు. బీఆర్‌టీయూ నేత రాంబాబు యాదవ్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని, దీనిని మానుకోకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని ఆయన హెచ్చరించారు. గ్రేటర్ హైదరాబాద్, శివారు మున్సిపాలిటీలలో తాగు, మురుగు శుద్ధి పనులు చేసునతన్న కిందిస్థాయి ఉద్యోగులు ఓటీ కంపెన్సేషన్ నిలుపుదల విషయంపై ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. సెలవు దినాల్లో ఓటీ చేసునతన్న తప్పకుండా కంపెన్సేషన్ వస్తుందన్నారు. రాంబాబు యాదవ్ అసత్య ప్రచారాలు చేస్తే తాటతీస్తాం నకిలీ కార్మిక నేత రాంబాబు యాదవ్ మోసాలపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కొంతమంది అత్యవసర విభాగం కార్మికులు 8 గంటలకు బదులుగా 12 గంటలతోపాటు సెలవు దినాలలో ఓటి పని చేస్తున్నారని, వారికీ తప్పకుండ కంపెన్సేషన్ ఇప్పించబడుతుందని, అధికారులు తిరస్కరించినా, కంగర్ యూనియన్ దృష్టికి తీసుకరావాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక పక్షపాతి అని, కార్మికులకు అన్యాయం జరిగితే సహించరని గుర్తు చేసారు. ఓటీ చేస్తున్న కార్మికుల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని లేబర్ యాక్ట్ ప్రకారం శాఖపరమైన ఉత్తర్వులు జలమండలి ఎండి కె.అశోక్ రెడ్డి జారీచేశారని, ఈ విషయమై ఆయనతో చేర్చించమని పేర్కొన్నారు. ఇప్పటికే జలమండలిలో క్రింది స్థాయి కార్మికులు చాలా తక్కువగా ఉన్నారని, ఉన్న కార్మికులపై పనిభారం అధికంగా పడు తుందని, కాంగార్ యూనియిన్ ఈ విషయాన్ని ముఖ్య మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందని, జలమండలి కార్మికుల హక్కులను సాధించిపెట్టడంలో కాంగార్ యూ నియన్ ఎల్లప్పుడు ముందుంటుందని రాజిరెడ్డి స్పష్టం చేశారు.

## బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న రవిశేఖర్‌రెడ్డి



బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పివి.రవిశేఖర్ రెడ్డి

**హైదరాబాద్, జూలై 18 ప్రభాతవార్త**
అమ్మవారి చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి రాష్ట్రం సుభిక్షంగా, కరువు కాటకాలు లేకుండా, పచ్చగా, నీటి ఎద్దడి లేకుండా సుఖ శాంతులతో ఉండాలని బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారిని కోరినట్లు రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి, గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. బోనాల పండుగను పునస్కరించుకొని అమ్మవారిని ప్రతి రోజు వివిధ అలంకరణలో భక్తులకు దర్శనం ఇస్తున్నారు. శుక్రవారం గాజుల అలంకరణలో ఉన్న అమ్మవారిని ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు. ఆలయ కమిటీ సభ్యులు డాక్టర్ రవిశేఖర్ రెడ్డి సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమములో అమీర్‌పేట్ కాంగ్రెస్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రావు, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, భరత్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు ఆకుల భూలక్ష్మిదేవి, మహేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్ పోలీసు స్టేషన్‌లో మతిస్థిమితం లేని వ్యక్తి

**అల్వాల్, జూలై 18 ప్రభాతవార్త:** అల్వాల్ పోలీసు స్టేషన్‌లో మతి స్థిమితం లేని వ్యక్తి ఉన్నాడు. అరవై ఏళ్ళకు పైబడిన వ్యక్తి తన కుటుంబ సభ్యులకు చెందిన సమాచారం ఇవ్వలేక పోతున్నాడు. తెల్ల రంగు షర్టు, పసుపు పంచ ధరించడం జరిగింది. ఈ వ్యక్తికి సంబంధించిన సమాచారాన్ని తమకు అందించాలని పోలీసులు కోరుతున్నారు.

## ఆపరేషన్ కగార్‌ను ఆపండి



ర్యాలీ నిర్వహిస్తున్న విప్లవ సంఘాల నేతలు

**అల్వాల్, జూలై 18 ప్రభాతవార్త:** ఆపరేషన్ కగార్‌ను తక్షణం నిలిపి వేయాలని కోరుతూ అల్వాల్ సుభాష్‌నగర్‌లో ర్యాలీ నిర్వహించారు. విప్లవ సంఘాలకు చెందిన నేతలు ప్రతినిధులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాలు పంచుకున్నారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన అమరులైన 19 మందిని స్మరించుకోవడం జరిగింది. సమస్యలను శాంతి యుతంగా పరిష్కరించుకోవాలని కాల్పుల విరమణను కేంద్రం ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం శాంత అధ్యక్షతన జరిగింది.

## శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి ఆలయంలో లక్ష కుంకు మార్చన



**చార్మినార్, జూలై 18 ప్రభాతవార్త :** ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలు సందర్భంగా శుక్రవారం హరిబౌలిలోని శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి ఆల యంలో లక్ష కుంకు మార్చన కార్యక్రమం జరిగింది. ఆలయ కమిటి సలహాదారులు రాందేవ్ అగర్వాల్, కుటుంబ సభ్యులు ఆలయంలో జరిగిన లక్ష కుంకు మార్చనలో పాల్గొన్నారు.

## ఫీజు బకాయిల కోసం బిసి విద్యార్థుల మహార్యాలీ



ఫీజుల బకాయిల కోసం విద్యార్థులతో కలిసి మహార్యాలీ నిర్వహిస్తున్న బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ

**హైదరాబాద్, జులై 18 ప్రభాతవార్త**
బిసి విద్యార్థులు శుక్రవారం నగరంలో మహార్యాలీ నిర్వహించారు. ఫీజుల బకాయిలకు ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఫీజుల బకాయిలు విడుదలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్నారు. 16 లక్షల75 వేల విద్యార్థుల భవిత అంధకారంలోకి నెట్టబట్టారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సంతలో సరుకుగా మారిన ఉన్నత విద్య నేడు గాలిలో దీపంగా మారిందన్నారు. 8 వేల కోట్ల ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో ఉన్నత విద్యకు దూరమవుతున్నారని చెప్పారు. 'ఫీజులు చెల్లించాలని కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్నారు ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని తేల్చి చెబుతున్నారు. సర్టిఫికెట్లు సకాలంలో ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం అవుతున్నారు, ఉద్యోగాలు వచ్చిన కోల్పోతున్నారు, విద్యాశాఖ మంత్రి లేక విద్య పై పర్యవేక్షణ లేక విద్యావ్యవస్థ నిర్వీరమవుతున్నది'అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే ఫీజుల బకాయిలు చెల్లించకపోతే ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్త ఆందోళనలు నిర్వహిస్తామని వేముల రామకృష్ణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం నాయకులు చంద్రశేఖర్ గౌడ్, అక్షయ్, మనీష్ ,శివకుమార్, ప్రియాంక, వాణి, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నూతన ముఖద్వారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



అర్చీని ప్రారంభిస్తున్న తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

**సికింద్రాబాద్, జూలై 18 ప్రభాతవార్త:**
ప్రజలు పండుగలను గొప్పగా జరుపుకోవాలని, సుఖ సంతోషాలతో జీవించాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆకాంక్షించారు. శుక్రవారం బన్సీలాల్ పేట డివిజన్ పద్మారావు నగర్‌లో గల హమాలీబస్తీలో ఎమ్మెల్యే సొంత నిధులతో నూతనంగా నిర్మించిన శ్రీ నల్లపోచమ్మ ఉప్పలమ్మ దేవాలయ ముఖద్వారం (ఆర్చి) ని ఆయన ప్రారంభించారు. ముందుగా బస్తీ వాసులు డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. బస్తీలో ని మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్చిని ప్రారంభించిన అనంతరం ఆలయం లోపల పర్యటించి పరిశీలించారు. అనంతరం బస్తీలోని బొడ్రాయికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల శుభాకాంక్షలు తెలిపారు. బస్తీలోని ప్రజల కోరిక మేరకు బొడ్రాయి ప్రతిష్టించామని, ఆర్చిని నిర్మించామని చెప్పారు. రోడ్లు, డ్రైనేజీ సమస్యలను కూడా పూర్తి స్థాయిలో పరిష్కరించామని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం ఒక్కటే మిగిలి ఉన్నదని అది కూడా పూర్తయితే సంపూర్ణ అభివృద్ధి జరిగినట్లు అయ్యేదని చెప్పారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కోసం నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా బస్తీలో పర్యటించి ఇక్కడి ప్రజల దీనస్థితి గమనించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. బస్తీ వాసుల ఏకాభిప్రాయం కొరవడిన కారణంగా ఇండ్ల నిర్మాణం జరగలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత, పద్మారావు నగర్ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, బస్తీ ప్రతినిధులు సుభాష్, యాదగిరి, కుషాల్, శ్యామ్, అంబులెన్స్ సురేష్, దుర్గ, నాయకులు మహేష్, మహేందర్ గౌడ్, కుమార్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, ప్రేమ్ కుమార్, లక్ష్మీపతి, ముక్కా శ్రీనివాస్, అబ్బాస్ పాల్గొన్నారు.


## సంస్కృతిరత్న ధర్మారావు తెలుగు సినిమా "సమగ్ర గ్రంథం చరిత్రలో నిలిచిపోతుంది



సంస్కృతిరతన్న ధర్మారావు రచించిన 86 వసంతాల తెలుగు సినిమా"సమగ్ర గ్రంథాన్ని ఆవిష్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, జూలై 18 ప్రభాతవార్త:**
అంతర్జాతీయ తెలుగుసాంస్కృతిక సారస్వత సంఘం (ఇట్కలా) అధినేత, సంస్కృతిరత్న డా.కె ధర్మారావు అన్నారు. గురువారం అక్కల మహేశ్వర ప్రసాద్, జ్యోత్స్న, ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డాక్టర్ కె.ధర్మారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఇట్కలా అమెరికా అధ్యక్షులు, రిచమండ్ సీనియర్ క్రికెటర్, సాఫ్టవేరు ప్రముఖులు కల్యాణచక్రవర్తి మాట్లాడుతూ అమెరికా లోని తెలుగు రాష్ట్రాల లోని కొన్ని నగరాల ప్రాముఖ్యత తెలిపారు. తెలుగు అర్థం చేసుకునే చిన్న వారికి మరికొంత మంది పెద్దలు, విపులంగా సనాతన ధర్మం, చందమామ కథలు గురించి వివరించారు. ఎటువంటి పుస్తకాలూ తెలుగు వారికి మన భాష పట్ల వున్న మమకారాన్ని తెలియచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మారావు తాను రచించిన 86 వసంతాల తెలుగు సినిమా"సమగ్ర గ్రంథాని బహుకరించారు. కాలని తెలుగు ప్రముఖులు సురేందర్, జ్యోతి సురేందర్, రమేష్, యామిని రమేష్ హైస్కూల్ విద్యార్థి, శ్రీహిత్ సంధాన కర్త గా వ్యవహరించారు.

## 20న చాతుర్మాస్య దీక్ష ప్రారంభించనున్న ఉత్తరాది మఠం పీఠాధిపతి సత్యాత్మ తీర్థ శ్రీపాదుల



**హైదరాబాద్, జులై 18 ప్రభాతవార్త**
మధ్వ మహా సంస్థానానికి సంబంధించిన ఉత్తరాది మఠం పీఠాధిపతి సత్యాత్మ తీర్థ శ్రీపాదుల ఈనెల 20వ తేదీ నుంచి నగరంలో చాతుర్మాస్య దీక్ష ప్రారంభించనున్నారు. కాచిగూడ, లింగంపల్లిలోని ఉత్తరాది మఠంలో స్వాముల వారి చాతుర్మాస్య దీక్ష ఉంటుంది. 20వ తేదీ నుంచి సెప్టెంబర్ 7వ తేదీ వరకు ఈ చాతుర్మాస్య దీక్ష కొనసాగుతుంది. ఈ సందర్భంగా శనివారం ఉత్తరాది మఠం పీఠాధిపతి సత్యాత్మ తీర్థ శ్రీపాదుల పురః ప్రవేశం ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాచిగూడ శ్యామ్ మందిర్ నుంచి లింగంపల్లి ఉత్తరాది మఠం వరకు అత్యంత వైభవోపేతంగా స్వాగత ఊరేగింపు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో వేలాది మంది భక్తులు, భజన మండళ్లు, యువత పాల్గొననున్నారు. శనివారం సాయంత్రం ఆరు గంటలకు కాచిగూడ శ్యామ్‌మందిర్ నుంచి స్వాగత ఊరేగింపు ప్రారంభమవుతుందని శ్రీ ఉత్తరాది మఠం నగరశాఖ పేర్కొంది.

## రోడ్డు దాటుతుండగా ఢీకొట్టిన క్రేన్ ..మహిళ మృతి

**24వ అంతస్తు నుంచి కిందపడి కార్మికుడు మృతి**

**హైదరాబాద్, జులై 18 ప్రభాతవార్త**
కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రెండు వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు దుర్మరణం చెందారు. రోడ్డు దాటుతున్న మహిళను క్రేన్ వెహికిల్ ఢీకొట్టడంతో ఓ మహిళ మృతిచెందగా.. టవర్‌బూమ్‌పై నుంచి జారిపడి ఓ కార్మికుడు మరణించాడు. వివరాల్లోకి వెళ్తే.. మూసాపేటకు చెందిన దాసరి లావణ్య ప్రశాంత్ నగర్‌లో హౌస్ కీపింగ్ పనిచేస్తుంది. గురువారం తెల్లవారుజామున డ్యూటీ కి వెళ్లే క్రమంలో మూసాపేట వద్ద రోడ్డు దాటుతుండగా అతివేగంగా వచ్చిన క్రేన్ వాహనం ఢీ కొట్టింది. దీంతో తీవ్ర గాయాలైన లావణ్య.. గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూసింది. మరోవైపు మధ్యప్రదేశ్‌లోని గోపరి గ్రామానికి చెందిన యువరాజ్ పటేల్ (22) కూకట్‌పల్లిలోని హానర్ హోమ్స్‌లో టవర్ బూమ్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. గురువారం రాత్రి మిషన్ ఆపరేట్ చేస్తుండగా ప్రమాదవశాత్తు 24వ అంతస్తు నుంచి కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో యువరాజ్ పటేల్ అక్కడికక్కడే మరణించాడు. ఘటనాస్థలిని పరిశీలించిన పోలీసులు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గిరిశ్ కుమార్ తెలిపారు.

## అమ్మవారి శాకంబరి అలంకరణ మహోత్సవం



అమ్మవారి శాకంబరి అలంకరణ మహోత్సవంలో పాల్గొన్న దమ్మని శ్రవణ్ కుమార్

**పేట్ బషీరాబాద్, జూలై 18, ప్రభాతవార్త**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 డివిజన్ జీడిమెట్ల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర శివ వీరాంజనేయ ఆలయంలో అమ్మవారి శాకంబరి అలంకరణ మహోత్సవం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి డి.సి.సి ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవనం గడపాలని అమ్మవారిని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బి మల్లారెడ్డి, ఎస్ శ్యామ్ రావు, వి అశోక్ గౌడ్ కే సంతోష్ కుమార్, కె శేఖర్ చారి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎంపీ నిధులు కేటాయించాలి



ఎంపీ రాజేందర్‌కు వినతిపత్రం అందజేస్తున్న శంకర్ రెడ్డి

**పేట్ బషీరాబాద్, జూలై 18, ప్రభాతవార్త**
బిజెపి సూరారం డివిజన్ అధ్యక్షుడు కేశవ్ యాదవ్ ఆధ్వర్యంలో సూరారం డివిజన్లోని సంజయ్ గాంధీ నగర్‌లో స్థానికులు బస్తివాతులతో కలిసి వివేకానంద కమ్యూనిటీ హాల్ నిధుల విడుదల కోసం బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బక్క శంకర్ రెడ్డి అధ్యక్షతన స్థానిక ఎంపీ ఈటెల రాజేందర్‌ని కలిసి ఎంపీ లార్డ్స్ నుంచి నిధులు విడుదల చేయాలని కోరడం జరిగింది. దానికి ఎంపి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, భద్రప్ప చారి తదితరులు పాల్గొన్నారు.

## దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సేవలు మరవలేనివి



యూసుఫ్‌గూడ బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో బూత్ కమిటీ నాయకులతో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి.

**యూసుఫ్‌గూడ, జూలై 18, ప్రభాతవార్త :**
అహర్నిశలు ప్రజల సంక్షేమం కోసం పాటు పడిన గొప్పనాయకుడు దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అని ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం యూసుఫ్‌గూడలోని బీఆర్ఎస్ క్యాంపు కార్యలయంలో వెంగళ్‌రావునగర్ డివిజన్‌కు సంబంధించిన బూత్ స్థాయి నాయకుల సన్నాహక సమావేశంలో మాగంటి సునీత గోపినాథ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన ప్రభుత్వ పథకాలను దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ నియోజకవర్గ ప్రజలకు అందే విధంగా కృషి చేశారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం నినాదంతో ఆయన నిత్యం ప్రజల మధ్యే ఉండేవారని ఆయన లేని లోటు తీరనిదని తెలిపారు. రాబోయే ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకునేందుకు బూత్‌స్థాయి నుంచి నాయకులు కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంగళ్‌రావునగర్ కార్పొరేటర్ దేదిప్యా విజయ్‌కుమార్, యూసుఫ్‌గూడ కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



నగరంలో జరిగిన హై లైఫ్ ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడల్స్

## వికలాంగుల పెళ్ళికానుకను రెండు లక్షలకు పెంచాలి

**-ఎన్‌పిఆర్‌డి అధ్యక్షుడు తుడుం రాజేందర్**



వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య, సంస్థ డైరెక్టర్ శైలజలకు వినతిపత్రం అందజేస్తున్న ఎన్.పి.ఆర్.డి నాయకులు తుడుం రాజేందర్, మాహమ్మద్ షఫీ అహ్మద్ , మల్లిఖార్జున్ తదితరులు

**మలక్ పేట,జూలై 18, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న వికలాంగుల పెళ్ళికానుక ప్రోత్సాహాన్ని లక్ష రూపాయల నుంచి రెండు లక్షల రూపాయలకు పెంచాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి ఇండియా జాతీయ అధ్యక్షుడు తుడుం రాజేందర్, స్పైనల్ కార్డ్ ఇంజురీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మాహమ్మద్ షఫీ అహ్మద్, ఎన్ పి ఆర్ డి ఇండియా రాష్ట్ర అధ్యక్షులు దైనంపల్లి మల్లికార్జున్ తదితరులు మలక్ పేట నల్గొండ చౌరస్తా లోని వికలాంగుల సంక్షేమ భవన్ లో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, శాఖ కమిషనర్ శైలజలను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భార్యాభర్తలిద్దరూ వికలాంగులైన కుటుంబాలు పెళ్లి అనంతరం అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాన్ని రెండు లక్షలకు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శబరి చావ్లా, మన్నే పోచయ్య , ఎం. మహేశ్వర్ పాల్గొన్నారు.

## ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**: అడిషనల్ డిసిపి శ్రీకాంత్**



అడిషనల్ డీసీపీ శ్రీకాంత్ ను సన్మానించి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న కొమిరెల్లి రాజశేఖర్ రెడ్డి, చౌకి రవికుమార్,నారాయణ రెడ్డి తదితరులు

**మలక్ పేట జూలై 18, ప్రభాతవార్త :** ఉత్సవాలను శాంతియుత వాతావరణం లో ప్రశాంతంగా జరుపుకోవాలని సౌత్ ఈస్ట్ జోన్ డిసిపి శ్రీకాంత్ పేర్కొన్నారు. ఓల్డ్ మలక్ పేట్ పోచమ్మ దేవాలయ కమిటీ సభ్యులు, కమిటీ ప్రతినిధులు కొమిరెల్లి రాజశేఖర్ రెడ్డి, చౌకి రవికుమార్, కే.శివరాజ్ , ఈస్ట్ జోన్ పీస్ కమిటీ అధ్యక్షులు నారాయణరెడ్డి, పీస్ కమిటీ సభ్యులు వి. విజయకుమార్ తదితరులు అడిషనల్ డీసీపీ శ్రీకాంత్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ఉత్సవాలకు రావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. అదేవిధంగా మలక్ పేట ఏసిపి సుబ్బరామిరెడ్డి రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

## పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉండాలి : కార్పొరేటర్



శానిటేషన్ సిబ్బందికి చెత్త రిక్షాలు అందజేస్తున్న బొక్క భాగ్యలక్ష్మీ తదితరులు

**మలక్ పేట,జూలై 18, ప్రభాతవార్త:** పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉండాలని బొక్క భాగ్యలక్ష్మీ పేర్కొన్నారు. ముస్లిం బాగ్ లో జరిగిన కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బందికి చెత్త రిక్షాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశుద్ధం విషయంలో రాజీ పడోద్దని, సిబ్బందికి కావాల్సిన పరికరాల కోసం నన్ను సంప్రదించాలని సూచించారు. డివిజన్ మొత్తం పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు ఈ కార్యక్రమంలో శానిటేషన్ జవాన్ రాజు, సూపర్ వైజార్లు గణేష్, శ్రీనివాస్, నర్సింగ్, ముజీబ్, శ్రీను, అక్షయ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివి : కమిషనర్



**తుర్కయంజాల్ జులై 18, ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూరు వార్డు కార్యాలయంలో పారిశుధ్య కార్మికులు మరియు స్వయం సహాయక సంఘాల సభ్యుల కోసం 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఒక మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించబడింది. పారిశుధ్య కార్మికులు సమాజంలోని పరిశుభ్రతకు బలమైన ఆధారస్తంభంగా నిలుస్తూ, నిత్యం సముదాయ శుభ్రత కోసం శ్రమిస్తున్నందున, వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందని తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమిషనర్ కే అమరేందర్ రెడ్డి అన్నారు. కమిషనర్ శుక్రవారం వారు మాట్లాడుతూ ఈ హెల్త్ క్యాంప్ లో సిబ్బందికి కంటి పరీక్షలు, రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్, బీపీ, షుగర్, గైనకాలజీకి సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించబడ్డాయి. పరీక్షల అనంతరం వారి ఆరోగ్య పరిస్థితిపై నివేదికలు ఇవ్వడమే కాకుండా అవసరమైన మందులు కూడా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్వో శ్రీనివాసులు , శానిటరీ ఇన్స్పెక్టర్ వినయ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సురేష్, వార్డ్ అధికారులు రాకేష్, శేఖర్, రాణి, బిల్ కలెక్టర్ లు అర్చన, మల్లేష్, నాగరాజు మరియు జవాన్లు సుధాకర్, నాగేశ్, మురళి, అర్జున్, పాండు,వైద్య బృందంలో డాక్టర్లు శిరీష, శృతి, తేజశ్రీ, రాఘవేందర్ గారితో పాటు వైద్య శాఖ సిబ్బంది నర్సింహ, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు

## నేడు డయల్ యువర్ డిఎం : డిపో మేనేజర్ సమత

**మలక్ పేట, జూలై 18 ప్రభాతవార్త:** దిల్ షుక్ నగర్ ఆర్టీసీ డిపోలో ఈనెల 19వ తేదీ శనివారం డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తునన్నట్లు దిల్ షుక్ నగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ సమత ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రయాణికులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని ప్రయాణికులు తమ సలహాలు, సూచనలు, ఫిర్యాదులను డిపో మేనేజర్ కి తెలియజేయగలరని పేర్కొన్నారు. ప్రయాణికులు సెల్ నం.9959226137లో సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల మధ్య సంప్రదించాలని కోరారు.



హైద్రాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్ శుక్రవారం లాల్ దర్వాజ సింహవాహిని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు

# ట్రంక్ లైన్ నిర్మాణపు పనుల్లో వేగం పెంచండి : ఎమ్మెల్యే

**వనస్థలిపురం. జూలై. 18. ప్రభాతవార్త**
సాగర్ రింగ్ రోడ్డు వద్ద నూతనంగా నిర్మిస్తున్న ట్రంక్ లైన్ పనులను ఎల్.బి.నగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు పరిశీలించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఏటా వర్షాకాలంలో వనస్థలిపురం మరియు హస్తినపురం డివిజన్ల నందు పలు కాలనీలు ముంపునకు గురయ్యేవి అని తెలిపారు.ప్రస్తుత ట్రంక్ లైన్ నిర్మాణం వల్ల ఎన్నో ఏండ్ల సమస్య పరిష్కారం అవుతుంది అని తెలిపారు.గతంలో ఇట్టి ట్రంక్ లైన్ నిర్మాణం కోసం దాదాపు 2 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందని,అట్టి నిధులు సరిపోకపోవడంతో మళ్ళీ అదనపు నిధుల కోసం జీ.హెచ్.ఎం.సీ.కమిషనర్ మరియు పలువురు అధికారులచే పలుసార్లు చర్చలు జరిపి మళ్ళీ మరికొన్ని నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.ఇట్టి ట్రంక్ లైన్ నిర్మాణ పనులు సకాలంలో పూర్తి అయితే మీద ఉన్న క్రిస్టియన్ కాలనీ,రాజీరెడ్డి కాలనీ,హస్తినపురం ఈస్ట్,న్యూ వెంకటరమణ కాలనీ,శ్రీ వెంకటరమణ కాలనీ,అనురాధ కాలనీ, ఓంకార్ నగర్ మరియు పలు చుట్టుపక్కల కాలనీవాసులకు వరదనీటి సమస్యల నుంచి పూర్తి స్థాయిలో విముక్తి లభిస్తుందని తెలిపారు.అలాగే నియోజకవర్గ పరిధిలో పలు ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని సుధీర్ రెడ్డి గారు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో హస్తినపురం డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు ఆందోజు సత్యం చారి,ఎల్.బి.నగర్ నియోజకవర్గ భారస పార్టీ యువజన అధ్యక్షులు రవిముదిరాజ్,యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి,కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ ధర్మకర్త ఛాతిరి మధుసాగర్ గార్లు పాల్గొన్నారు.



ట్రంక్ లైన్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

**హయత్ నగర్, జూలై 18 ప్రభాతవార్త :**
ప్రతి ఒక్కరు సైబర్ నేరల పట్ల అవగాహన కలిగి ఉండాలని సైబర్ క్రైమ్ విభాగం ఇన్స్పెక్టర్ సత్యనారాయణ అన్నారు. హయత్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు సైబర్ క్రైమ్ డిపార్ట్మెంట్, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు సైబర్ మోసాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. తెలియని లింకులు యాప్ లను తెరవరాదని, వివిధ రకాల యాప్ లు, లింక్ లతో సైబర్ మోసాలు, డిజిటల్ మోసాలు ఎలా జరుగుతున్నాయో, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సైబర్ నేరాలపై 1930 సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వడం ద్వారా రక్షణ పొందవచ్చునని తెలిపారు.కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ ఇందిర, అకాడమిక్ కోఆర్డినేటర్ నరసింహ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు యాదగిరి రెడ్డి, శారదా దేవి, ఎన్సిసి ఆఫీసర్ యాదయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.



అవగాహన కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు.

## నాదర్‌గుల్ సున్నం చెరువులోకి డ్రైనేజీ లైన్లను కలిపే పనులు నిలుపుదల చేయించండి

**కలెక్టర్‌కు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం వినతి**

**సరూర్‌నగర్, జూలై 18 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్ సున్నం చెరువును కలుషితం చేసే విధంగా పరిసర కాలనీలకు సంబంధించిన డ్రైనేజీ లైన్లను కలిపే పనులను నిలుపుదల చేయించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక నాదర్‌గుల్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను కోరింది. ఈ మేరకు శుక్రవారం సంఘం అధ్యక్షుడు బోయిని స్వామి ఆధ్వర్యంలో కార్యవర్గం వారు కలెక్టరేట్‌కు తరలివెళ్ళి ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓ వైపు హైదరాబాద్‌తో పాటు శివారు ప్రాంతాల్లో కాలుష్య కాసారాలుగా మారిన చెరువులను ప్రక్షాళన చేస్తుంటే నాదర్‌గుల్‌లో మాత్రం వర్షపు వరద నీటితో నిండి కళకళలాడుతూ భూగర్భ జలాల ద్వారా బోర్లకు, పంట పొలాలకు నీరందిస్తున్న సున్నం చెరువును డ్రైనేజీ నీటితో కలుషితం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. చెరువు సమీపంలోని ధరణి కాలనీ, రాగన్నగూడ నుండి దాదాపు వంద ఇళ్లకు సంబంధించిన డ్రైనేజీని సున్నం చెరువులోకి కలపడానికి పైప్‌లైన్లు వేస్తున్నారని వారు వెల్లడించారు. దీని వల్ల చెరువులోని మత్స్య సంపదకు అదే విధంగా పాడి పరిశ్రమకు నష్టం వాటిల్లుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అంతే కాకుండా చెరువు పరిసరాల్లోని బోర్ల నీరు కలుషితం అవుతుందని పంట పొలాలపై కూడా ప్రభావం పడుతుందని వారు వివరించారు. చెరువులోకి డ్రైనేజీ లైన్‌ను కలపకుండా మళ్లించడానికి ప్రత్యామ్నాయ అవకాశాలు ఉన్నప్పటికీ పట్టించుకోక యథేచ్ఛగా చెరువులోకే కలిపే ప్రయత్నాలు చేస్తున్నారని వారు వెల్లడించారు. ఈ నేపథ్యంలో తక్షణమే సదరు పనులు ఆపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బోయిని ఎల్లయ్య ముదిరాజ్, బొద్రమోని మల్లేష్ ముదిరాజ్, సంఘం డైరెక్టర్ మంత్రి అశోక్ ముదిరాజ్, మంత్రి మహేష్ ముదిరాజ్, బొద్రమోని భాస్కర్ ముదిరాజ్, తిరుపతి కృష్ణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



సున్నం చెరువులోకి కలపడానికి డ్రైనేజీ లైన్ పనులు నిర్వహిస్తున్న దృశ్యం

# విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి

**-సిఆర్‌పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ రాజశేఖర్**

**సరూర్‌నగర్, జూలై 18 ప్రభాతవార్త:** విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని సిఆర్‌పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ రాజశేఖర్ పిలుపునిచ్చారు. బాలాపూర్ మండలం మీర్‌పేట్‌లోని నారాయణ ఐఐటి ఒలంపియాడ్ పాఠశాలలో విద్యార్థులు కేబినెట్ ఇన్‌స్టాలేషన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాల్ బాబ్జి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన విద్యార్థుల కేబినెట్‌కు హెడ్ బాయ్‌గా ఎన్నికైన మణికంఠ, హెడ్ గర్ల్‌గా ఎన్నికైన కీర్తన శ్రీ, డిప్యూటీ హెడ్ బాయ్‌గా ఎన్నికైన త్రిజల్, డిప్యూటీ హెడ్ గర్ల్‌గా ఎన్నికైన అద్వితి రెడ్డి, జూనియర్ హెడ్ గర్ల్‌గా ఎన్నికైన విజ్ఞిక, జూనియర్ హెడ్ బాయ్‌గా ఎన్నికైన దినేష్ తదితరులకు బ్యాడ్జిలను ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందేలా వారిని ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. క్రమశిక్షణకు విద్యార్థులు ప్రాధాన్యతనివ్వాలని ఆయన తెలిపారు. ప్రిన్సిపాల్ బాబ్జి మాట్లాడుతూ విద్యార్థులు తమ బాధ్యతలు, నిబద్ధతలను విస్మరించరాదని అన్నారు. నాయకత్వ లక్షణాలను అలవాటు చేసుకొని భవిష్యత్తులో రాణించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిఎం గోపాల్‌రెడ్డి, ఏజిఎం రవీందర్ బాబు, హై స్కూల్ ఆర్అండ్‌డి శివరంజనిల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హై స్కూల్ కో-ఆర్డినేటర్ సృజన్ రాథోడ్, ఈ-కిడ్స్ ఆర్అండ్‌డి ప్రియాంక, రీజినల్ సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ జోజిరెడ్డి, వైస్ ప్రిన్సిపాళ్లు ధరణి, అనూషరెడ్డి, ఎడి రాజేందర్, ఎఓ మాధవి, సాఫ్ట్ స్కిల్స్ ట్రెయినర్ సంధ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.




విద్యార్థి కేబినెట్‌కు ఎంపికైన వారికి బ్యాడ్జిలు ప్రదానం చేసిన సిఆర్‌పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ రాజశేఖర్

## సమస్యల పరిష్కారానికి కృషి



వరుణ్‌గుప్తా, కిషోర్‌గౌడ్‌లకు వినతిపత్రం అందజేస్తున్న దినేష్‌సింగ్

**ఎల్.బి.నగర్, జులై 18 ప్రభాతవార్త:** డివిజన్ పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని కొత్తపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగాల కిషోర్‌గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బొగ్గరపు వరుణ్‌గుప్తా పేర్కొన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ మధుయాష్కిగౌడ్ ఆదేశాల మేరకు డివిజన్ అధ్యక్షులు లింగాల కిషోర్‌గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బొగ్గారం వరుణ్‌గుప్తా కొత్తపేట డివిజన్లో ఉన్న సమస్యలను పరిశీలించారు. మున్సిపల్ ఏఈతో మాట్లాడి బృందావన్‌కాలనీ రోడ్‌నెంబర్ 4లో కొత్త సీసీరోడ్డు, డ్రైనేజీ అభివృద్ధి పనులు చేయాలని విజ్ఞప్తి చేశారు. మోహన్‌నగర్ ఓల్డ్‌విలేజ్‌లో అభివృద్ధి పనులు, కొత్తపేట విలేజ్‌లో అంగన్వాడీ ఏర్పాటు చేయాలని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జీ.కృష్ణారెడ్డి, జహంగీర్‌బాబా గౌడ్, సమలేటి సాయిరాం పాల్గొన్నారు.

## కార్పొరేటర్‌లను పరామర్శించిన కెటిఆర్

**మల్కాజిగిరి జూలై18,ప్రభాతవార్త :**
మల్కాజిగిరిలో శుక్రవారం టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కార్పొరేటర్‌లను టిఆర్ఎస్ నాయకులను పరామర్శించారు. గత రెండు రోజుల క్రితం అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు టిఆర్ఎస్ కార్పొరేటర్లు నాయకులపై దాడులు చేయడంతో ఫర్ పె కేసులు నమోదయ్యాయి. శుక్రవారం సాయంత్రం టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జేఏసీ చైర్మన్ వెంకన్న,కార్పొరేటర్ సునీత రామ యాదవ్, శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా కిషోర్ కిషోర్, మాజీ కార్పొరేటర్ ఎన్ జగదీష్ గౌడ్, నాయకులు చిన్న యాదవ్, తదితరులను పరామర్శించారు . కార్యక్రమంలో మాజీ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, పాటు పలువు నాయకులు పాల్గొన్నారు



ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌లోని శ్రీఖిల్లామైసమ్మ దేవాలయం బోనాల జాతర మహోత్సవాలకు రావాలని మంత్రి సీతక్కకు ఆహ్వాన పత్రం అందజేస్తున్న చైర్మన్ సురేంద్రకుమార్

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**హయత్ నగర్, జూలై 18 ప్రభాతవార్త :**
గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు... ఈనెల 18న తెల్లవారుజామున లక్ష్మారెడ్డి పాలెం ఫ్లైఓవర్ దగ్గర మహేంద్ర షో రూమ్ ఎదురుగా ఒక గుర్తు తెలియని వ్యక్తి రోడ్డు దాటుతుండగా..గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అతను అక్కడికక్కడే మృతి చెందాడు. మృతి చెందిన వ్యక్తి సుమారు 45 నుండి 50 సంవత్సరాల వయసు కలిగి ఉంటాడని పోలీసులు తెలిపారు. మృతుడి కుడి చేతిపై బాలమణి అని పచ్చబొట్టు ఉందని, ఒంటిమీద మెరూన్ రంగు డబ్బాల లుంగీ ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడి సంబందికులు వివరాలకు 8712662285 ఫోన్ నెంబరును సంప్రదించాలని ఎస్సై వెంకట్ రెడ్డి సూచించారు.

## పారిశుధ్య సిబ్బంది సేవలు వెలకట్టలేనివి

**- కార్పొరేటర్ శ్వేత మధుకర్‌రెడ్డి**



సేఫ్టీ కిట్స్ పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ శ్వేత మధుకర్‌రెడ్డి

**సైదాబాద్, జూలై 18 ప్రభాతవార్త:** పారిశుధ్య సిబ్బంది సేవలు వెలకట్టలేనివని ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి అన్నారు. డివిజన్‌కు చెందిన పారిశుధ్య సిబ్బందికి సేఫ్టీ కిట్స్‌ను పంపిణీ చేసిన అనంతరం కార్పొరేటర్ శ్వేత మాట్లాడుతూ మనం నిద్ర నుండి లేవకముందే విధి నిర్వాహణలో నిమగ్నమయ్యే పారిశుధ్య సిబ్బంది సేవలు వెలకట్టలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు జంగం మధుకర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, నరహరి, ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## పార్కులో సౌకర్యాలు మెరుగుపర్చాలి

**: కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి**



అధికారులకు సూచనలు చేస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి

**సైదాబాద్, జూలై 18 ప్రభాతవార్త:**
సైదాబాద్ డివిజన్ కళ్యాణ్‌నగర్ పార్కులో మరిన్ని సదుపాయాలు కల్పించాలని కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అధికారులకు సూచించారు. అధికారులతో కలిసి పార్కును పరిశీలించిన అనంతరం కార్పొరేటర్ అరుణ మాట్లాడుతూ పార్కుకు వచ్చే ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని, పార్కును మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారిణి సునంద రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ విష్ణువర్ధన్, మేనేజర్ కిరణ్ కుమార్, కాలనీ అధ్యక్షుడు గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవ ఆహ్వాన కరపత్రిక ఆవిష్కరణ



**మల్కాజిగిరి జూలై18,ప్రభాతవార్త :**
ఆధ్యాత్మిక మానసిక ప్రశాంతత ను చేకూర్చేవి ఆలయాలేనని శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులు, ఆలయ అభివృద్ధి సభ్యులు అన్నారు.శుక్రవారం ఆనంద్ బాగ్ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పత్రిక సమావేశంను నిర్వహించారు.ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ అనంతరంబ్రహ్మోత్సవాల కార్యక్రమ విశేషలను వివరించారు. స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు శ్రావణ శుద్ధ దశమి గురువారం నుంచి శ్రావణ శుద్ధ పౌర్ణమి వరకు 05 ఆగస్టు 2025 నుండి 09 వ తేదీ వరకు ఐదు రోజుల పాటు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతాయని ఆలయం కార్యనిర్వాహణాధికారి ఎ బి రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు సభ్యులు తెలిపారు .ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా స్వామివారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించెందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన అన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు ముదుంబై వెంకట రమణా చార్యులు, మాట్లాడుతూ ,ఆలయం లో పాంచరాత్ర ఆగమం ప్రకారం పూజాది కార్యక్రమాలు జరుగుతున్నాయి అని అన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు ముదుంబై వేంకట రమణా చార్యులు,అర్చకులు తులసి వెంకట రమణా చార్యులు, చార్యులు,ఆలయ క్లార్క్ సంద్ర సుధాకర్ , ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సానాది శంకర్ , పి గణేష్ ఎం హేమంత్ కుమార్ జి శ్రీధర్, వి రవీందర్ రెడ్డి,వి అగోండ, అనిత, పద్మావతి, రత్నాకర్ రావు,సురేష్ కుమార్ సింగ్ మాజీ చైర్మన్, రాందాస్ సంతోష్ ముదిరాజ్, ఆలయ మాజీ ధర్మకర్త ఎమ్ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ



బోనాల ఉత్సవాలలో పాల్గొన్న మధురఉపేందర్‌రెడ్డి దంపతులు

**ఎల్.బి.నగర్, జులై 18 ప్రభాతవార్త:** ఆర్కేపురం డివిజన్ పరిధిలోని హరిపురి కాలనీ మహిళా మండలి ఆధ్వర్యంలో బోనాల పండుగ వేడుకను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బోనాల ఉత్సవ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు అమ్మవారికి బోనాలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో మహిళా మండలి సభ్యులు సుకన్య, వాణి, పద్మజ, లక్ష్మీ, అనిత, పద్మావతి, ఉమా, రాజేశ్వరి, మారం సుజాత, శోభ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్య తలెత్తకుండా చూడాలి : కార్పొరేటర్



**వనస్థలిపురం జూలై.18.ప్రభాతవార్త :** వర్షాకాలంలో కాలనీలలో డ్రైనేజీ సమస్య తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జి.ఎచ్.ఎం సి. స్టాండింగ్ కమిటీ సభ్యులు, హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అధికారులకు సూచించారు. డివిజన్ పరిధిలోని శ్రీ రమణ కాలనీ డ్రైనేజీ సమస్య ఉన్నదని కాలనీవాసుల పిర్యాదు మేరకు శుక్రవారం కార్పొరేటర్ శ్రీ రమణ కాలనీలో పర్యటించారు. వెంటనే పారిశుధ్య కార్మికులను రప్పించి డ్రైనేజీ పైపులైన్ లో పేరుకు పోయిన చెత్త చెదారాన్ని తొలగింపజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో డ్రైనేజీ పైప్ లైన్ లు పొంగి పొర్లుతుంటాయని,సిబ్బంది గమనిస్తూ ఎప్పటికప్పుడు పైపులైన్‌లలో పూడికతీతను తీస్తుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మమత మల్లేష్ గౌడ్,సతీష్ గౌడ్,గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాల ఏర్పాట్ల పరిశీలన



ఏర్పాటును పరిశీలిస్తున్న భాస్కర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, జులై 18 ప్రభాతవార్త:** ఆర్కేపురం డివిజన్ పరిధిలోని ఖిల్లా మైసమ్మ అమ్మవారిని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ దేప భాస్కర్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల జాతరకు సంబంధించి ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజా ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలను మంత్రి సీతక్క సమర్పిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ బోనాల పండుగను అత్యంత వైభవంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. బోనాల కోసం కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం కేటాయించిందన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేలా బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్ఐ, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి, రామకృష్ణ పురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు పున్న గణేష్‌నేత, దేవాలయం చైర్మన్ సురేంద్రకుమార్, బండి మధు, ధనరాజ్‌గౌడ్, పెద్దవూర, జంగారెడ్డి సైదులు, శ్రీశైలం, సందీప్, నబి, సంతోష్, విప్లవరెడ్డి పాల్గొన్నారు.

## వైదేహినగర్‌లో రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్



వైదేహినగర్‌లో రోడ్డు పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి.

**వనస్థలిపురం. జూలై. 18. ప్రభాతవార్త.**
బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వైదేహి నగర్ కాలనీలో నూతన రోడ్ల పనులు ప్రారంభించిన నైపద్యంలో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి గారు కాలనీ సభ్యులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ లెవెల్స్ సరి చూసుకుంటూ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని మరియు కాలనీ వాసులకు ఇబ్బందులు కలగకుండా వీలైనంత త్వరగా రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ఏఈ గోపాలకృష్ణ, వైదేహి నగర్ కాలనీ అధ్యక్షులు దామోదర్ రెడ్డి గారు, ఎస్ కే డి నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి,ఉపాధ్యక్షులు ఏ కిషన్ రావు గారు జంగారెడ్డి గారు కోశాధికారి శివరాం ప్రసాద్ గారు జాయింట్ సెక్రెటరీ టి నరసింహ రెడ్డి గారు సీనియర్ సిటిజన్ కోశాధికారి జయ రామ కృష్ణ శర్మ గారు శ్రీధర్ గారు మాలాద్రి గారు. మరియు పార్టీ నాయకులు శ్రీధర్ రావు, కాంతారావు, నరసింహారెడ్డి, ఉన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా పనిచేయాలి

**-డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి**



డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి

**తార్నాక, జులై 18 ప్రభాతవార్త :**
నగరంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో, గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి జిహెచ్ఎంసి అధికారులకు ముఖ్య సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "జిహెచ్ఎంసి ఎమర్జెన్సీ మాన్సూన్ టీములు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలి. ప్రతి ప్రాంతంలో నియమిత బృందాలు చురుకుగా స్పందిస్తూ, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కంట్రోల్ రూమ్ ద్వారా 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.అలాగే మ్యాన్ హోల్స్, నీటిలో మునిగిపోయే ప్రాంతాలు వంటి ప్రమాదకర ప్రాంతాలకు జాగ్రత్తగా బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు కూడా అవసరం లేని పక్షంలో బయటికి వెళ్లకుండా, విద్యుత్ స్తంభాలు మరి యు నీటి ప్రవాహ ప్రాంతాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. "ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండటం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని డిప్యూటీ మేయర్ పేర్కొన్నారు.

## నాచారంలో భారీ వర్షం..జలమయమైన రోడ్లు



వరద నీరును నాలాలోకి వెళ్లేందుకు చెత్తా చెదారాన్ని తొలగిస్తున్న మోహన్ రెడ్డి

**నాచారం, జులై 18 ప్రభాతవార్త :** శుక్రవారం కురిసిన భారీ వర్షానికి నాచారం రోడ్లన్ని జలమయమయ్యాయి. దీంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర అవస్థలకు గురయ్యారు. నాచారం చౌరస్తా నుంచి హబ్సిగూడ చౌరస్తా వరకు ట్రాఫిక్ జామ్ అయ్యింది. నాచారం భవాని నగర్‌లో మోకాళ్లలోతు నీరు రోడ్లపై ప్రవహించింది. కొత్తగా నిర్మించిన బ్రిడ్జి వద్ద వరద నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితిలో బీజేపీ జిల్లా నాయకుడు రాగిరి మోహన్ రెడ్డి స్వయంగా వరద నీటిలో నిలబడి, ప్రవాహంలో కొట్టుకొచ్చిన చెత్తను తొలగిస్తూ, వరద ప్రవాహాన్ని తగ్గించేందుకు కృషి చేశారు. అందరూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరే వరకు ఆయన నీటిలో ఉంటూ పని చేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. వారితో పాటు డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు ప్రకాష్, డివిజన్ అధ్యక్షులు నవీన్, ప్రతాప్ రెడ్డి, రవికాంత్, దయ గౌడ్, బస్వ రాజ్ తధితరులు పాల్గొన్నారు.



బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని 5వ డివిజన్‌లో నూతనంగా ఎన్నికైన కాలనీ సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని సన్మానిస్తున్న మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి: చిత్రంలో మాజీ మేయర్ పారిజాత, యూత్ కాంగ్రెస్ నాయకుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి తదితరులు